RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 285 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ గురువారం 20 జూన్ 2024



# ఓటమిని.. విజయంగా మార్చుకున్న జనసేనాని..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 19:

నిప్పులు చిమ్ముకుంటూ నింగికి నేనెగిరిపోతే నిర్దాక్షిణ్యంగా వీరు.. నెత్తురు కక్కుకుంటూ నేలకు నే రాలిపోతే నిర్ధాక్షిణ్యంగా వీరే..అని సమాజం సహజ రీతుల గురించి మహాప్రస్థానంలో మహాకవి శ్రీశ్రీ వివరించారు. ప్రపంచ సాహిత్యాన్ని ఔపోసన పట్టిన పవన్ కల్యాణ్‌కు ఈ విషయం బాగా తెలుసు. అందుకే పొగడ్తలకు ఆయన పొంగిపోలేదు. విమర్శలకు కుంగిపోలేదు. నడిచే దారిలో నలుగురు వచ్చిపోతుండడం ఎంత సహజమో%ౌ% ఆశయ సాధనలో గెలుపోటములు కూడా అంతే సహజమని నమ్మారు.ఎక్కడా వెనక్కి తగ్గకుండా.. ఏ మాత్రం అధైర్యపడకుండా%ౌ% పరిస్థితులతో రాజీపడి సర్దుకుపోకుండా అసలు లక్ష్యం వైపు అన్ని అడుగులూ వేశారు. ఓటమిని విజయంగా మార్చుకోవడమెలాగో పుస్తకాల్లో చదివి తెలుసుకుని అంతటితో వదిలిపెట్టలేదు. తన రాజకీయ జీవితానికి అన్వయించి, ఆచరించి అనుకున్నది సాధించారు. తాను ఎక్కడైనా పవరర్ స్టార్‌నే అని నిరూపించుకున్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడానికి పవన్ కల్యాణ్ ఎంతగా ఎదురుచూశారో.. అంతకు కొన్ని లక్షల రెట్లు%ౌ% అభిమానులు, కార్యకర్తలు ఏళ్ల తరబడి నిరీక్షించారు. పవన్ కల్యాణ్ ప్రమాణస్వీకారం రోజు మెగా కుటుంబం ఎంత సంబరంలో మునిగిపోయిందో%ౌ%. ఆయన అభిమానగణం మొత్తం అంతే ఆనందంతో వేడుకలు చేసుకుంది. అది పవన్ కల్యాణ్ తనకు తానుగా రాసుకున్న చరిత్ర. తాను మాత్రమే రాయగల చరిత్ర.



మిగతా 2లో

# నేడు రాజధానిలో చంద్రబాబు పర్యటన



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 19:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం రాజధాని ప్రాంతంలో పర్యటించనున్నారు. ఉండవల్లిలోని ప్రజావేదిక నుంచి ఉదయం 11 గంటలకు పర్యటన ప్రారంభం కానుంది. 2015 అక్టోబరు 22న ఉద్దండరాయునిపాలెంలో రాజధానికి శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించనున్నారు. అనంతరం సీడ్ యాక్సిస్ రోడ్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, మంత్రులు, న్యాయమూర్తుల గృహ సముదాయాలు, ఐకానిక్ నిర్మాణాల కోసం పనులు మొదలుపెట్టిన సైట్‌లను పరిశీలిస్తారు. ఐదేళ్లపాటు తన పాలనలో రాజధాని నిర్మాణాలను నిలిపివేసిన జగన్.. భవనాలను పాడుబెట్టారని దుయ్యబట్టారు. 70.. 80శాతం నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను సైతం వైకాపా ప్రభుత్వం వదిలేసిందన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా రాజధాని పర్యటనకు వెళ్లిన చంద్రబాబును వైకాపా ప్రభుత్వం అడ్డుకుంది. తాజాగా ఆయన.. ముఖ్యమంత్రి హోదాలో రాజధాని ప్రాంతంలో పర్యటించి నిర్మాణాల స్థితిగతులను తెలుసుకోనున్నారు.

# రుషికొండ పర్యాటక శాఖ స్థలంలో పర్యాటక శాఖ భవనాలను నిర్మించడం తప్పా..?

## -మాజీ మంత్రి రోజా

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 19:

విశాఖ నగరాన్ని విశ్వనగరంగా అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్న మా ప్రభుత్వంలో అంతర్జాతీయ ప్రమాణాలతో భవనం నిర్మించడం తప్పా..?వర్షానికి కారిపోయే అసెంబ్లీని, సచివాలయాన్ని కట్టినవాళ్లకు అత్యంత నాణ్యతతో రుషికొండలో భవనాలు నిర్మించడం చూసి ఓర్వలేకపోవడం సమంజసమేనా..?2021లోనే కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు సమగ్ర వివరాలిచ్చి రుషికొండ నిర్మాణాలు చేపట్టిన మాట వాస్తవం కాదా..?61 ఎకరాల్లో 9.88 ఎకరాల్లోనే ఈ నిర్మాణాలు చేపట్టాం... ఇందులో అక్రమం ఎక్కడుంది..? విశాఖ ఖ్యాతిని ఇనుమడించేలా, రాష్ట్రానికే తలమానికంగా భవనాలు నిర్మించడం కూడా



నేరమేనా..?ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా ఫైవ్ స్టార్ వసతులతో నిర్మాణాలు చేయడం తప్పేనా...?ఏడు బ్లాకుల్లో ఏమేమీ నిర్మాణాలు, వసతులు ఉంటాయో గతంలోనే టెండర్ డాక్యుమెంట్లలో పొందుపర్చిన మాట వాస్తవం కాదా...?హైకోర్టుకు ఈ నిర్మాణాలపై ప్రతి దశలోనూ అధికారులు నివేదిక సమర్పించిన వాస్తవం దాచేస్తే దాగుతుందా..?ఇన్నాళ్లూ ఇవి జగనన్న సొంత భవనాలని ప్రచారం చేసిన వాళ్లు ఇప్పటికైనా అవి ప్రభుత్వ భవనాలని అంగీకరిస్తారా..? లేదా..? హైదరాబాద్ లో సొంతిల్లు కట్టుకున్నారని, హయత్ హోటల్ లో లక్షలకు లక్షలు ప్రజల డబ్బులను అద్దెలు చెల్లించిన వాళ్లా... ఈరోజు విమర్శలు చేసేది..?లేక్ వ్యూ గెస్ట్ హౌస్, పాత సచివాలయం ఎల్ బ్లాక్, హెచ్ బ్లాక్ లలో 40 కోట్లతో హంగులు అద్ది రాత్రికి రాత్రి వాటిని వదిలేసి విజయవాడ వచ్చేసిన వాళ్లా ఈరోజు విమర్శలు చేసేది..?మా జగన్ అన్న పైన, మాపైన ఎంత వ్యక్తిత్వ హననం చేసినా రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటంలో వైసీపీ వెన్ను చూపేది లేదు... వెనకడుగు వేసేది లేదు..!!

# గంజాయి, డ్రగ్స్ విచ్చల విడి వినియోగం పై ఉక్కుపాదం మోపుతాం.!

## -రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత.

ఆంధ్ర ప్రగతి అమరావతి, జూన్ 19 : గంజాయి, డ్రగ్స్ విచ్చల విడి వినియోగంపై మరియు అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపడతామని రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11.19 గంటల సమయంలో అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ను



విచ్చల విడిగా వినియోగించడం జరుగుచున్నదని, మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు ఒక టాస్కుఫోర్సును కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలు శాంతి భద్రత విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, అటు వంటి సమస్యలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. దిశ చట్టం లేకుండా దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారని, ఆ పోలీస్ స్టేషన్లను మహిళా పోలీస్ స్టేషన్లుగా మారుస్తామన్నారు. పోలీస్ శాఖ పరంగా కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు, చాలా పోలీస్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు లేకుండా ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యలు అన్నింటినీ రాబోయే రోజుల్లో పరిష్కరిస్తామన్నారు.

మిగతాది 2లో...

# నా ఓటమికి కారణం అదే.. షర్మిల కీలక వ్యాఖ్యలు.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 19:

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడప లోక్‌సభ నియోజకవర్గంలో తన ఓటమిపై స్పందించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో కడప స్థానం నుంచి బరిలో నిలిచిన షర్మిల మూడో స్థానానికి పరిమితం అయ్యారు. అక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి విజయం సాధించారు. అయితే కడపలో తన ఓటమిపై షర్మిల తొలిసారి స్పందించారు. బుధవారం షర్మిల మాట్లాడుతూ..

మిగతాది 2లో...

## పాస్ పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాల పై రాజకీయ రంగులు ఉండొద్దు.!




ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 19:
గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు సంబంధించిన లోగోలు, సర్టిఫికెట్లు జారీ చేసే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. పాస్ పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాల్లో ఎలాంటి ఫొటోలు, రంగులు, రాజకీయ పార్టీ జెండాలు ఉండేందుకు వీల్లేదని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2019-24 మధ్య అమలు చేసిన కొన్ని పథకాలకు పేర్లు మార్చామని ఆమేరకు ఆదేశాలు ఇచ్చినట్టు వెల్లడించింది. గత ప్రభుత్వంలో పథకాలకు ఉన్న పేర్లను తక్షణం తొలగించాలని సూచించింది. కొత్త పేర్లు ఖరారు చేసేంత వరకూ సదరు పథకాల జనరల్ పేర్లను కొనసాగించాలని స్పష్టం చేసింది. పార్టీ రంగులు, జెండాలతో ఉండే ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్లు, పాస్ పుస్తకాలు, లబ్ధిదారుల పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాలను నిలిపివేయాల్సిందిగా ఆదేశాలిచ్చింది. ధ్రువీకరణ పత్రాలు, పాస్ పుస్తకాలు, ఇతర పత్రాలు జారీ చేయాల్సిన నమూనాలను కూడా జతపరుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాల్లో ఎలాంటి మార్పులు జరిగినా తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేసింది. ఈమేరకు కార్యదర్శులు, హెచ్ఓడీలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.

## గంజాయి, డ్రగ్స్ విచ్చల విడి వినియోగం పై ఉక్కుపాదం మోపుతాం.!

*(మొదటి పేజి తరువాయి)*

తమ పార్టీ నాయకులు, ప్రతినిధుల కోసం కాకుండా ప్రజల కోసం, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ అధికారులు ఎటు వంటి రాజీ లేకుండా పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా విచ్చల విడిగా విమర్శించేలా, వ్యక్తిత్వ హననానికి పాల్పడే విధంగా పోస్టులు పెట్టడాన్ని ఏమాత్రము సహించబోమని ఆమె హెచ్చించారు.
ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన తనను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, కొణిదల పవన్ కళ్యాణ్ మరియు కూటమి నాయకులు అందరికీ మరియు పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకంతో తనపై ఉంచిన గురతర భాద్యతను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## నా ఓటమికి కారణం అదే..

*(మొదటి పేజి తరువాయి)*

కడపలో పరిస్థితి వేరు.. ఎన్నికల సమయంలో కడపలో అధికార పార్టీ ఎంపీ ఉన్నాడు, ఎమ్మెల్యే ఉన్నాడు.. అక్కడ ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురై బతుకుతున్న ప్రజలు.. ప్రభుత్వానికి (వైసీపీ) వ్యతిరేకంగా పనిచేసినా, ఓటు వేసినా వారికి వచ్చే స్కీమ్‌లు పోతాయి అని, కేసులు పెడతారని, దాడులు చేస్తారని అక్కడి ప్రజల్లో భయం ఉంది. ఓటుకు రూ. 3,500 ఇచ్చారు (వైసీపీ).. విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేశారు. వైసీపీ కోసం పనిచేయకపోతే కేసులు పెడతామని, స్కీమ్‌లు తీసేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. ఇలా ఎన్నో ప్రలోభాలకు కడప ప్రజలు గురయ్యారు.
నేను గెలవకపోవడానికి కారణం టైమ్ అనే నేను అనుకుంటున్నాను..నేను కడపలో తిరిగింది 14 రోజులు మాత్రమే.. మిగిలిన సమయం రాష్ట్రవ్యాప్తంగా కాంపెయిన్ చేశాను.. కడపలో 14 రోజులు తిరిగినప్పటికీ చాలా ప్రాంతాలను కవర్ చేయలేకపోయాం.. చాలా వరకు రురల్ ప్రాంతాల్లో రాజశేఖర్ రెడ్డి బిడ్డ పోటీ చేస్తుంది అనే విషయం తెలియలేదు. మేము పోటీ చేసింది కూడా.. హత్య చేయించిన వాళ్లు (వివేకానందరెడ్డిని చంపినవాళ్లు) మళ్లీ చట్టసభల్లోకి వెళ్లకూడదని మేము పోటీ చేయడం జరిగింది. అది జరగకపోయి ఉండొచ్చు.. పైన దేవుడు అన్ని చూస్తున్నాడు.. వాళ్ల పాపం పండుతుంది.. పండే రోజు కోసం దేవుడు కూడా ఎదురుచూస్తున్నాడు.." అని అన్నారు.అలాగే ఏపీ ఎన్నికల ఫలితాలపై షర్మిల స్పందిస్తూ.. ప్రజలు వారికి మార్పు కావాలనే నిర్ణయం తీసుకున్నారనేది స్పష్టంగా కనిపించిందని అన్నారు. అందుకే ఈ ఎన్నికలు జగన్ కోసం, జగన్‌కు వ్యతిరేకం అనే నిర్ణయం మీదే ఆధారపడి జరిగాయని చెప్పారు. జగన్‌కు వ్యతిరేకంగా మార్పు కావాలని ప్రజలు గట్టి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అందువల్లే కాంగ్రెస్ పార్టీ కూడా అనుకున్న స్థాయిలో ఓట్లు సాధించలేకపోయిందని అన్నారు. పోలింగ్‌కు నెల రోజుల ముందు చేసిన సర్వేలో.. కాంగ్రెస్‌కు 6 నుంచి 7 శాతం ఓటు షేర్ ఉందని తేలిందని చెప్పారు. తాము కూడా విస్తృతంగా ప్రచారం చేశామని.. తమ ఓటు షేర్ 8 శాతం దాటుతుందని భావించామని.. అది కూడా జరగలేదని అన్నారు. అందుకు కారణం.. ప్రభుత్వం మారాలనే నిర్ణయంతో ఉన్న ప్రజలు, వారి ఓటు వృథా కాకుండా ఉండాలని కాంగ్రెస్‌కు ఓటు వేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవడం మొదలుపెట్టిందని.. రానున్న కాలంలో ఇది మరింతగా పెరుగుతుందని.. రాహుల్ గాంధీ నాయకత్వంలో తాము పనిచేస్తామని చెప్పారు. 2029 ఎన్నికల నాటికి కాంగ్రెస్ మంచి పొజిషన్‌కు వస్తుందనే నమ్మకం తమకు ఉందని ధీమా వ్యక్తం చేశారు.

## పది రోజుల్లో న్యాయం జరగాలి..

### లేదంటే కుటుంబమంతా నిరాహార దీక్ష.!



ఆంధ్ర ప్రగతి అనంతపురం జూన్ 19:
వైకాపా ప్రభుత్వ హయాంలో బస్సుల కొనుగోలు విషయంలో తమను దొంగలంటూ జైలుకు పంపారని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "నా బస్సులపై తప్పుడు కేసులు నమోదు చేశారు. బీఎస్ 3 వాహనాలు అమ్మినవారు, రిజిస్ట్రేషన్ చేసినవారు ఇంటికి పోయారు. 10 రోజుల్లో నాకు న్యాయం జరగాలి.లేదంటే నా కుమారుడు, కోడలు ఎస్పీ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తారు. నేను, నా భార్య డీటీసీ ఆఫీస్ ఎదుట నిరసన చేపడతాం. ఈ విషయం సీఎం చంద్రబాబు, ప్రభుత్వానికి సంబంధించింది కాదు. నా వ్యక్తిగత విషయం.. నాకు న్యాయం జరగాలి. ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందంటే పార్టీకి రాజీనామా చేస్తా" అని జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు.

# రాష్ట్ర సమగ్రతను కాపాడండి.

### -రాయలసీమ కూడా ఆంధ్రప్రదేశ్ లో భాగమే. - బొజ్జా దశరథరామిరెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 19:
రాయలసీమ సాగునీటి సాధన సమితి మరియు ప్రజా సంఘాల ఉద్యమాల ఫలితంగా గత వైసిపి ప్రభుత్వం శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తూ ఆ ఒప్పందంలో భాగంగా రాయలసీమలో కొన్ని రాష్ట్ర స్థాయి కార్యాలయాలను ఏర్పాటు చేసిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం రాయలసీమలో ఏర్పాటు అయిన కార్యాలయాలను అమరావతికి తరలిస్తున్నారు అన్న వార్తలను ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన సందర్భంగా బొజ్జా దశరథ రామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తూ బుదవారంనాడు పత్రికా ప్రకటనను నంద్యాల సమితి కార్యాలయంలో విడుదల చేశారు.
గత ప్రభుత్వం శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తున్నాం అంటూనే కీలకమైన హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చెయ్యకుండా, కొన్ని న్యాయ సంబంధిత సంస్థలను కర్నూలులో ఏర్పాటు చేసిన విషయాన్ని బొజ్జా ఈ సందర్భంగా గుర్తు చేసారు. సాగునీటి రంగాన్ని పూర్తిగా అలక్ష్యం చేసి ప్రాజెక్టులను శిథిలావస్థకు దిగజార్చిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. దీనితో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వానికి 2024 సార్వత్రిక ఎన్నికలలో రాయలసీమ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ప్రకటనలో పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు చేపట్టిన యువగళం కార్యక్రమంలోనూ, పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రాజెక్టుల సందర్శన మరియు తదనంతర కార్యక్రమాలలో రాయలసీమ సమానాభివృద్ధికి, సాగునీటి రంగ అభివృద్ధికి సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల రిజర్వాయర్ తదితర నిర్మాణాలతో పాటు, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు, సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్ తదితర అనేక అంశాలను ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు దేశం పార్టీ పై సంపూర్ణ విశ్వాసంతో రాయలసీమ ప్రజలు ఆ పార్టీకి 2024 సార్వత్రిక ఎన్నికల్లో బ్రహ్మ రథం పట్టారని స్పష్టం చేశారు.
రాయలసీమ కూడా ఆంధ్రప్రదేశ్ లో భాగం అనే భావనతో రాయలసీమ సమానాభివృద్ధికి చంద్రబాబు నాయుడు కార్యక్రమాలు చేపడతామని ప్రకటించడాన్ని సాగునీటి సాధన సమితి ఆహ్వానించిన విషయాన్ని ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి గుర్తు చేశారు.కానీ పైన పేర్కొన్న కార్యక్రమాల అమలుపై కార్యాచరణ చేపట్టకుండా, ఉన్న అరకొర కార్యాలయాల తరలింపుపై వార్తలు రావడం రాయలసీమ సమాజానికి దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ కార్యాలయాల తరలింపు చేపట్టడం లేదని ప్రభుత్వం ప్రకటిస్తూనే, రాయలసీమ అభివృద్ధికి కృషి చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనలకు కార్యాచరణ దిశగా అడుగులు వేయాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాలపై అత్యంత ప్రాధాన్యతగా ప్రభుత్వం తక్షణమే స్పందించి, రాష్ట్ర సమగ్రతకు విచ్చిన్నం జరగకుండా ఆపాలని బొజ్జా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

### -చీకటిని తొలగించే సూర్యుడు రాహుల్ గాంధీ. -రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరం.

### -జె లక్ష్మీ నరసింహ యాదవ్ :కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు.





ఆంధ్ర ప్రగతి కల్లూరు జూన్ 19:
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ గ 54వ జన్మదిన వేడుకలు పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం నంద్యాల చెక్పోస్ట్ దామోధరం సంజీవయ్య భవనంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఆ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కేకు కట్ చేసి కార్యకర్తలకు కార్మికులతో కూడా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది అనంతరం అక్కడ ఉన్నటు వంటి కార్మికులకు స్వీట్లు పంచిపెట్టారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జై లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో,కాంగ్రెస్ పార్టీ గణనీయంగా పంచుకుందని,దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కుటుంబం కి 240 సీట్లు రావడంహర్షనీయమన్నారు.రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకొని 300కు పైగా సీట్లు సాధించి,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం లక్ష్మీ నరసింహ యాదవ్ జోష్యం చెప్పారు. ఇండియా కూటమి ఒక 30 సీట్లు సాధించి ఉంటే ఈ రాష్ట్రానికి మొట్టమొదటి సంతకం ప్రత్యేక హోదా పైన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ రైతులకు రుణమాఫీ జరిగి ఉండేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ గతం కంటే 2024 ఎన్నికల్లో భారీగా పుంజుకుందని ఆంధ్రప్రదేశ్లో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీది అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడమే మా లక్ష్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం కోసం ఒక సైనికులాగా పార్టీ కోసం పనిచేస్తామని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలనుకుంటే ఎప్పుడో 2009లో ప్రధానమంత్రి అయ్యేవాడు ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ప్రేమను స్వేచ్ఛను సమానత్వాన్ని ఇవ్వాలనేదే రాహుల్ గాంధీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్ జిల్లా ఉపాధ్యక్షులు బోయ రమణ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆసిఫ్ ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు సుందర్ జిల్లా కార్యదర్శి హుస్సేన్ , అమర్నాథ్ యాదవ్ , నాయుడు,కార్మికుల అప్రోచ్ హుస్సేన్ రాహుల్ గాంధీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిని.. విజయంగా మార్చుకున్న జనసేనాని..!

*(మొదటి పేజి తరువాయి)*

దారుణ పరాజయాన్ని, చరిత్రలో నిలిచిపోయే గెలుపుగా మార్చుకున్న పవన్..పరిస్థితులన్నీ అనుకూలించినప్పుడు, అందరి సహకారం లభించినప్పుడు, సకల అస్త్రాలు సిద్ధంగా ఉన్నప్పుడు, అంచనాలు లేనప్పుడు విజయాన్ని సాధించడం, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం ఎవరైనా చేయగలరు. కానీ పూర్తి ప్రతికూల పరిస్థితుల మధ్య, ఎవరి తోడ్పాటూ లేని చోట, ఆకాంక్షలు, అంచనాల భారం పెరిగిపోయినప్పుడు%ా% దారుణ పరాజయాన్ని, చరిత్రలో నిలిచిపోయే గెలుపుగా మార్చాలంటే అపార ధైర్యసాహసాలు, ఓటములకు చలించని ధీరత్వం, మొక్కవోని పట్టుదల, పరిస్థితులను మార్చివేయగల శక్తిసామర్థ్యాలు, భవిష్యత్ పరిణామాలను అంచనా వేయగల అసాధారణ ముందుచూపు, అంతే లేని ప్రజాకర్షణ వీటన్నింటికీ మించిన స్థితప్రజ్ఞత కావాలి.
జనసేనానికి ఈ లక్షణాలు అన్నీ ఉన్నాయని 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు నిరూపించాయి. 2019లో ఒకే ఒక్క స్థానంలో గెలిచిన పార్టీని 2024 ఎన్నికల్లో 21 చోట్ల పోటీ చేసి%ా%. నిలబడ్డ అభ్యర్థులందరినీ గెలిపించి వందశాతం విజయం సాధించిన స్థితిలో నిలబెట్టడం ద్వారా పవన్ తన రాజకీయ భవిష్యత్తును, జనసేన దశనే కాదు.. రాష్ట్రానికే దిశానిర్దేశం చేశారు.గత తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని ఎత్తులు పై ఎత్తులు..
వందశాతం విజయం సాధించిన పార్టీగా జనసేనను మార్చే క్రమంలో పవన్ అనేక రాజకీయ సమీకరణాలు చేశారు. పొత్తుల ప్రయోగాలతో సరికొత్త రాజకీయం సృష్టించే ప్రయత్నం చేశారు. జనం నాడి తెలుసుకునేందుకు ఎత్తులు పైఎత్తులు వేశారు. గత తప్పుల నుంచి పాఠాలు నేర్చుకున్న.. పవన్.. ఎవరి అంచనాలకు అందని రీతిలో కొత్త పొత్తులు కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే అంతిమ లక్ష్యంగా ఆలోచనలు చేసిన పవన్%ా%ఎవరిని కలుపుకుపోతే ఎలాంటి లాభాలు కలుగుతాయో ఊహించారు. పవన్ అంచనాలన్నీ నిజమని, ప్రస్తుత పరిణామాలకు తగ్గట్టుగానే ఆయన రాజకీయ నిర్ణయాలు తీసుకుంటున్నారనీ, ఆ నిర్ణయాలన్నింటితో ఉమ్మడి ప్రయోజనం దక్కుతుందని ఈ ఎన్నికలు రుజువు చేశాయి.
ఏకంగా ప్రధాని మోదీతో ప్రశంసలు పొందిన పవన్..ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండడం కోసం పవన్ రచించిన వ్యూహాలు ఏపీ ఎన్నికల ఫలితాలనే కాదు.. దేశ రాజకీయాలనూ శాసిస్తున్నాయి. ఎన్డీఏలో టీడీపీ ప్రధాన పాత్రగా మారడం వెనుకున్నది పవనే. అందుకే ఇప్పుడాయన తెలుగు రాష్ట్రాల్లోనే కాదు జాతీయ స్థాయిలో పవర్ స్టార్. ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో పవన్‌ను తుఫాన్‌తో పోల్చారంటే.. ఆయన పొలిటికల్ స్టామినా ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు.గెలుపు భయాన్ని కల్పించిందన్న గొప్ప నాయకుడు..పవన్ మాస్ ఇమేజ్ ఉన్న నాయకుడు. పార్టీలకు అతీతంగా ఆయనకు అభిమానులున్నారు. పవన్ రాజకీయ ప్రసంగాల్లో యువతకు భారీ ఆదరణ ఉంది. యూత్‌కే కాదు.. తల పండిన రాజకీయ నేతలు సైతం పవన్ ప్రసంగాలను, గెలుపు తర్వాత ఆయన అడుగులను జాగ్రత్తగా గమనిస్తున్నారు. పొలిటికల్ పవర్ స్టార్‌నని నిరూపించుకున్న పవన్.. ఇక పాలనపై తన మార్క్ చూపించనున్నారు. గెలుపు ఆనందాన్ని కాకుండా భయాన్ని కల్పించిందని చెప్పిన పవన్%ా% అంతే బాధ్యతతో పని చేస్తానని అందరికీ హామీ ఇచ్చారు. ఎన్నికల్లో చెప్పినవన్నీ చేస్తానన్నారు. అంతేకాదు..పవన్ ఎన్నికల ప్రసంగాలకు, గెలిచిన తర్వాత మాట్లాడిన మాటలకు మధ్య స్పష్టమైన తేడా కనిపించింది. ఎన్నికల ప్రచార సభల్లో ఎవరైనా లెక్కలేదన్న తరహాలో ఉన్న పవన్ మాటలు%ా%. విజయం తర్వాత అందరినీ కలుపుకుపోయే నాయకుడిలా మారాయి.ఎవరితోనూ తనకు వ్యక్తిగత శత్రుత్వం లేదంటున్న పవన్%ా% ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం, రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడమే తన లక్ష్యమంటున్నారు. ఇన్నాళ్లూ ఓ రాజకీయ పార్టీ నేతగా, ప్రతిపక్ష నేతగా ఉన్న పవన్ ఇప్పుడు డిప్యూటీ సీఎంగా సరికొత్త హోదాతో ప్రజల కోసం పని చేయనున్నారు.ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు పవన్ కళ్యాణ్. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బాధ్యతలు చేపట్టారు.ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు ఫైళ్లపై సంతకాలు చేశారు.ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన వన సంబంధిత పనులకు అనుసంధానించి నిధులు మంజూరుపై మొదటి సంతకం చేశారు. గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాలు నిర్మాణానికి రెండవ సంతకం చేశారు.ఉపముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూఎస్, పర్యావరణ, శాస్త్రసాంకేతిక, అటవీశాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పవన్ వెంట మెగా బ్రదర్ నాగబాబు, జనసేన మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు.

# నీటిముంపు బాధితుల స్థానికతపై ఇంటింటి సమగ్ర సర్వే



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 19:
నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నల్లమల అరణ్యంలోని కృష్ణానది ఒడ్డున ఉన్న సిద్దేశ్వరం, జానాలగూడెం , బలపాలతిప్ప గ్రామాల్లో బుధవారం ప్రభుత్వ అధికారులు ఇంటింటికి వెళ్లి వారి స్థానికతపై సమగ్ర సర్వే చేపట్టారు.సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులును మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నీటిమునక బాధితులతో కలిసి వెళ్లి వారి కష్టాలు వినతి పత్రం ద్వారా తెలుపుకున్నారు. అలాగే మంగళవారం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి బాధితులకు అండగా ఉండేందుకు సిద్దేశ్వరం వెళ్లేందుకు వెళ్లగా రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు సంగమేశ్వరం వద్ద ఆపి సిద్దేశ్వరం వెళ్ళవద్దని, శాంతి భద్రతల సమస్య తల్లేత్తే అవకాశం ఉందని బైరెడ్డిని ఆపారు. దీంతో బైరెడ్డి జిల్లా ప్రభుత్వం ఉన్నతాదికారుల దృష్టికి సంగమేశ్వరం నుంచే భాదితుల గోడు వివరించగా ప్రభుత్వ పరంగా బాధితులకు న్యాయం చేసేందుకు గ్రామాల్లో స్థానికంగా ఉన్న వారి వివరాలు సేకరించి వారం రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామని బైరెడ్డికి హామీ ఇవ్వడంతో సిద్దేశ్వరం వెళ్లకుండానే సప్తనదుల సంగమేశ్వరంలో శ్రీలలితా సమేత సంగమేశ్వర స్వామి వార్లకు బైరెడ్డి ప్రత్యేక పూజలు చేసి వేనుతిరిగారు.బైరెడ్డికి జిల్లా అధికారులు ఇచ్చిన హామీ మేరకుబుధవారం కర్నూలు ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ గీతా మహాలక్ష్మి, కర్నూలు కలెక్టరేట్ ఇరిగేషన్ ఏఈవిజయకుమార్ రెడ్డి తదితర అధికారుల బృందం సిద్దేశ్వరం, జనాలగూడెం, బలపాలతిప్ప గ్రామాల్లో పర్యటన చేస్తూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటరు కార్డులు అడిగి వారి స్థానికతను నిర్ధారణ చేసేందుకు సర్వే చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ గ్రామాల్లో ఇంటింటి సర్వే చేస్తున్నామని బృందం అధికారులు చెప్పారు.

## మంత్రి ఎన్ ఎండి ఫరూక్ ని అభినందించిన రెడ్ క్రాస్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 19:
నంద్యాల జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ బృందం వైస్ చైర్మన్ మారుతీ ఆధ్వర్యంలో మంత్రి ఫరూక్ ని కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు రిటైర్డ్ నంద్యాల జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ పి.బాబన్ ,చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్ పాల్గొన్నారు.నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ అభివృద్ధి కి సహకరించాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు.

## నంద్యాల జిల్లా ఎస్పీకి నేరుగా ఫిర్యాదు చేయాలన్న, లేదా మాట్లాడాలి అనుకున్న ఈ విధంగా సంప్రదించండి.

**-మీ యొక్క సమస్యను ముందుగా మీ స్టేషన్ పోలీస్ అధికారిదృష్టికి తీసుకొని వెళ్ళండి.**
**-సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రాకుండా ఈ నంబర్ కు 9154987020 వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయండి.**
**-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 19:
నంద్యాల జిల్లా ప్రజలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి, సీసీసి సెంట్రల్ కంప్లైంట్ సెల్ గురించిన సమాచారం తెలుసుకొనుటకు శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు నంద్యాల జిల్లా ఎస్పీని సంప్రదించాలి లేదా మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నెంబర్ కు ఫోన్ చేసి, లేదా మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధృవపత్రమును వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చును. మరి ముఖ్యంగా మీ యొక్క సమస్యను ముందుగా మీ పోలీస్ అధికారి దృష్టికి తీసుకొని వెళ్లండి. సదరు సమస్యకు న్యాయం జరగకపోతే జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి జిల్లా పోలీస్ అధికారికి గాని 9154987020 నంబర్ కు గాని ఫోన్ చేసి మీ సమస్యను తెలియజేయవచ్చు. కానీ సదరు సమస్య మీ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారి దృష్టికి తీసుకుని వెళ్లకుంటే సమయం వృధా అవుతుంది. కావున ప్రజలు అర్థం చేసుకోగలరని తెలియజేయుచున్నాము. ఆన్లైన్ మోసాలకు సంబంధించి, జాబ్ ఇప్పిస్తామని మోసం చేసిన, బిట్ కాయిన్స్ సంబంధించి, లోన్ యాప్లలో మోసపోయిన, మరి ఏ ఇతర సైబర్ మోసాలకు గురైన వారు మొదటగా 1930 నెంబర్ కు , లేదా సైబర్ క్రైం ప్రభుత్వ వెబ్సైట్లో గాని, జిల్లా సైబర్ క్రైమ్ విభాగాన్ని సంప్రదించవచ్చునని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఆలయ భూములు మరియు షాపుల వేలం ఆదాయం



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 19:
నంద్యాల పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వెలిసిన శ్రీ ఆంజనేయ కోదండరామ స్వామి దేవస్థానానికి చెందినటువంటి ఆలయభూములు మరియు షాపులు జూన్ 19వ తేదీ బుధవారం మూడు సంవత్సరములకు బహిరంగనిర్వహించడం జరిగినది. గత సంవత్సరం భూములపై 260000/- రాగ, ఈ సంవత్సరం భూములపై 306000/ రూపాయలు వచ్చినది. అయితే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 46000 రూపాయలు దేవస్థానమునకు అదనంగా ఆదాయం చేకూరునది. అదేవిధంగా దేవస్థానం చెందినటువంటి 3 రూములు బహిరంగ వేలం వేయడం ద్వారా గతంలో13500/ రూపాయలు వచ్చినది.ఈ సంవత్సరం17600 దేవస్థానమునకు బహిరంగ వేలం రూముల ద్వారా వచ్చినది గతం కంటే నెలకు 4100 రూపాయలు ఆదాయం చేకూరినది అని శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి రామాంజనేయ శర్మ తెలిపారు.

## అల్ట్రాసౌండ్ మార్గదర్శకుడు శాస్త్రవేత్త ఇయాన్ డోనాల్డ్ సేవలు చిరస్మరణీయం

### -సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.



ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 19:
జూన్ 19 న అల్ట్రాసౌండ్ మార్గదర్శకుడు, శాస్త్రవేత్త ఇయాన్ డోనాల్డ్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో అల్ట్రాసౌండ్ మార్గదర్శకుడు, శాస్త్రవేత్త ఇయాన్ డోనాల్డ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.?

## ఎమ్మెల్యే బుడ్డాను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యులు.



ఆంధ్ర ప్రగతి మహానంది, జూన్ 19:
శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహానంది మండల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం ఆత్మకూరులోని టీడీపీ పార్టీ కార్యాలయంలో, ఎమ్మెల్యే ను ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మూర్తి బాబు, భూమా మహేష్, సయ్యద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ గా సాగిన వేలం పాటలు.



ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 19:
మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన ఆలయ భూముల వేలాలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈవో స్వర్ణముఖి ఆధ్వర్యంలో వేలాలు నిర్వహించగా 4,46 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత ఏడాది నాలుగు లక్షల 36 వేల రూపాయలు ఆలయం వచ్చిందన్నారు. 29 ఎకరాలకు వేలంపాటలు నిర్వహించగా 15 ఎకరాలు మాత్రమే వేలాల ద్వారా రైతులు దక్కించుకున్నట్లు తెలిపారు. దాదాపు మిగతా పది ఎకరాలు సరియైన పాటదారులు ముందుకు రాకపోవడంతో వాయిదా వేశామన్నారు. వీటికి సంబంధించి త్వరలోవేలాలు నిర్వహిస్తామన్నారు.వేలాల సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తో పాటు సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 02రోజులు జైలు శిక్ష.

### -నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ .



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 19:
నంద్యాల పట్టణంలోని శ్రీనివాససెంటర్ దగ్గర నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ వారి సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టు పడగా సదరు వ్యక్తులను విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి, నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్. రామభూపాల్ రెడ్డి గారి ముందు హాజరుపరచగా సదరు గౌరవ జడ్జి గారు ముద్దాయికి 02 జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.అల్వకొండ. రాజేష్ 21 సంవత్సరాలు సన్నాఫ్ ఏ. రాజు గోస్పాడు గ్రామం మరియు మండలం.

## ఏపీలో పెద్ద ఎత్తున ఐఏఎస్‌ల బదిలీలు...




**అమరావతి జూన్ 19,** ఆంధ్ర ప్రగతి:
ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున ఐఏఎస్‌లను బదిలీ చేశారు. పలువురు అధికారులను జేఏడీకి అటాచ్ చేశారు. పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్‌లను జీఏడీకి అటాచ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మురళీధర్ రెడ్డిని కూడా జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.శ్రీలక్ష్మి స్థానంలో పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శిగా శశిభూషణ్ కుమార్, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా గోపాలకృష్ణ ద్వివేదిని నియమించారు.పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా సిద్ధార్థ జైన్, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా సౌరబ్ గౌర్, నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా సౌరబ్ గౌర్ (అదనపు బాధ్యతలు), పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా కోన శశిధర్, ఐటీ-ఆర్టీజీఎస్ కార్యదర్శిగా కోన శశిధర్ (పూర్తి అదనపు బాధ్యతలు), ఉద్యాన, మత్స్య శాఖ సహకార విభాగాల కార్యదర్శిగా బాబు, ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌గా కాటమనేని భాస్కర్, ముఖ్యమంత్రి కార్యదర్శిగా ప్రద్యుమ్న, ఆర్థిక వ్యయ విభాగం కార్యదర్శిగా జానకి, పశు సంవర్థక శాఖ కార్యదర్శిగా ఎంఎం నాయక్, గనుల శాఖ డైరెక్టర్, కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్, ఏపీఎండీసీ ఎండీగా ప్రవీణ్ కుమార్ (అదనపు బాధ్యతలు), ఆర్థిక శాఖ కార్యదర్శిగా వినయ్ చందులను నియమించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 19: నంద్యాల పట్టణ అధ్యక్షులఆఫీస్ నందు కాంగ్రెస్ పెద్ద ల ఆధ్వర్యంలో దాసరి చింతలయ్య కేకు కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా చింతలయ్య మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పెద్ద లు జవహర్ లాలు నెహ్రూ మొదలు రాజీవ్ గాంధీ వరకు భారత దేశం నకు ప్రధాన మంత్రులు చేసి ప్రాజెక్టు లు రైల్వే లైన్ విమాన సకర్యాములను పెద్ద పరిశ్రమలను పేద లకు ఇంటి స్థలం ను బ్యాంకు లను కల్పించి న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు దేశం లో 234ఎంపీ సీట్లు సాధించిబిజెపి కి కని విప్పు కలిపించి న నాయకుడు రాహుల్ గాంధీ రాబోయే కలామ్ లో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకొని 350ఎంపీ సీట్లు దేశ్వప్తంగా సాధించి ప్రధాని బాధ్యతలు చేపట్టడం ఖాయం అయన అన్నారు. అధికార ప్రతినిధి ఉకొట్టు వాసు మాట్లాడు తు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జోడో పాద యాత్ర చేసి రాహుల్ గాంధీ కూటమి అత్యధికముగాఎంపీ సీట్లు సాధించిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, అధికార ప్రతినిధి ఉకొట్టు వాసు, ఆనందరావు,సత్తరు సలాం,పాలరాజ్ అభిషేకం రత్నయ్య సత్యానందు పుల్లయ్య సికిందర్ మొదలగు కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు.

# విద్యార్థుల జీవితాలతో

## నంద్యాల తాసిల్దార్ కార్యాలయం

# చెలగాటం..!

- ఈ డబ్ల్యూ ఎస్, క్యాస్ట్, ఇన్కమ్, ఓ బి సి,సర్టిఫికెట్స్ పైసలు ఇస్తేనే పని.
- పైసలు ఇవ్వకుంటే ఫైల్స్ కనపడటం లేదని మాయ మాటలు.
- విఆర్వో లు లాగిన్ చేయాలంటే గగనమే.
- రెవెన్యూ కార్యాలయంలో బక్క పలచని వ్యక్తి దళారీ హవా.
- అప్లికేషన్ సంతకానికి 200 ,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కు 2 వేలు వసూళ్లు.
- తహశీల్దార్ కార్యాలయంలో అడుగు  పెట్టాలంటే భయపడుతున్న విద్యార్థులు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 19: దేశవ్యాప్తంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పాఠశాలలు,కళాశాలలు తెచ్చుకున్నాయి.విద్యార్థులకు ఈ డ బ్ల్యూ, క్యాస్ట్,ఇన్కమ్, ఓబీసి సర్టిఫికెట్స్ అవసరం.ఓసిల్లో పేదరికం వున్నవారు రిజర్వేషన్ కోసం ఈ డ డబ్ల్యూ సర్టిఫికెట్ అవసరం,అలాగే బిసి వారికి ఓబీసి సర్టిఫికెట్ అవసరం.దీనితో పాటు క్యాస్ట్,ఇన్ కం సర్టిఫికెట్స్ అవసరం.విద్యార్థుల అవసరాన్ని రెవెన్యూ అధికారులు,సిబ్బంది కొందరు మధ్య దళారులను పెట్టుకొని క్యాష్ చేసుకుంటున్నారు.పైసలు ఇస్తే ఫైల్స్ లో సంతకాలు జరుగుతాయి.పైసలు ఇవ్వకపోతే ఫైల్స్ కనపడవు.రెవెన్యూ కార్యాలయంలో విద్యార్థులు అడుగుపెట్టాలంటే బయటపడే పరిస్థితి తీసుకొచ్చారు.కార్యాలయంలో ఇటీవల ఒక అధికారి వద్ద బక్క పలచని దళారిని నియమించుకుని అప్లికేషన్ కు 200 వందలు,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కు 2 వేలు వసూళ్లు చేస్తున్నట్టు కొందరు భాదితులు కె.ఎస్.కె.న్యూస్ ముందు మొరపెట్టుకున్నారు.విద్యార్థుల జీవితాలతో రెవెన్యూ కార్యాలయం చెలగాటం ఆడుతుంది.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలో పట్టశాలలు,కళాశాలలు మొదలయ్యాయి.విద్యార్థులు ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు,ఉద్యోగాలు,ఎం సెట్,స్కాలర్ షిప్ కోసం సంబంధించిన సర్టిఫికెట్స్ కోసం మీ సేవా,సచివాలయంలో నమోదు చేసుకుంటారు.ఇక్కడి నుంచే విద్యార్థులకు అసలు కథ మొదలవుతుంది. మీ సేవా,సచివాలయం నుంచి పట్టణ విఆర్వో ల లాగిన్ కు వెళుతుంది.విఆర్వో లు సచివాలయంలో ఎపుడు వుంటారో లాగిన్ ఎప్పుడు ఫార్వర్డ్ చేస్తారో ఎవరికి తెలియదు.కొందరు మాత్రం నిత్యం తహశీల్దార్ కార్యాలయంలో దర్శనం ఇస్తుంటారు.అక్కడ మాత్రం విద్యార్థులు సచివాలయం కు తిరుగుతూనే వుంటారు.విఆర్వో లాగిన్ నుంచి అర్ ఐ లాగిన్ కు వెళుతుంది ఇక్కడ ఇబ్బంది లేదు,అర్ ఐ లాగిన్ నుంచి తహశీల్దార్ లాగిన్ కు చేరుతుంది ఇక్కడ సమస్య లేదు.విద్యార్థులకు సంబంధించిన ఫైల్స్ మొదట్లో విఆర్ఓ లా నుంచి పెద్ద సమస్య గా మారింది.తహశీల్దార్ సంతకం అయిన తర్వాత కంప్యూటర్ ఆపరేటర్ వద్దకు ఫైల్స్ వెళతాయి.ఇక్కడే అసలు చిక్కు కొందరి ఫైల్స్ ఉంటాయి,కొందరి ఫైల్స్ కనపడవు అంటే అసలు విషయం అది అని తెలుసుకోలేని విద్యార్థులు మరలా తిరిగి మొదటినుంచీ ప్రాసెస్ మొదలు పెడితే సమయం వృదా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్యాస్ట్,ఇన్ కం సర్టిఫికెట్స్ ప్రింట్ కావాలన్నా సైట్ ఓపెన్ కావడం లేదు,కొత్తగా అప్లయ్ చేసుకోవాలన్నా సైట్ ఓపెన్ కాకపోవడంతో అందరూ ఇబ్బందులకు గురవుతున్నారు.సచివాలయంలో విఆర్వో లు విధులకు ఇష్టా రాజ్యంగా వస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు.గ్రామాల్లో భూములు కొలవాలంటే 3 వేలు,5 వేలు ఇస్తేనే పని జరుగుతుందని లేకపోతే వారి ఇష్టా రాజ్యం గా మారిందని కొందరు ఆరోపణలు చేస్తున్నారు.

## ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలం :సిపిఎం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 19: కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే ధరలను నియంత్రిస్తామని పగర్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింతగా పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయని సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు,పట్టణ  కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ ,లక్ష్మణ్, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు శివ, వీర సేన లు అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని రకాల ధరలను నియంత్రిస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు అదుపు చేయడంలో ఘోరంగా మోడీ ప్రభుత్వం విఫలం చెందిందని, ప్రజల ఇబ్బందులు  తనకేం పట్టనట్లు ఎవరు ఎలా ఉన్నా నాకు సీఎం పదవి దక్కిందని సీఎం చంద్రబాబు వ్యవహరించడం సరైంది కాదని, ఇప్పటికైనా పెరిగిన ధరలను అదుపు చేయాలని అన్నారు .ఇప్పటికే పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతుంటే మరోవైపు ఏం కొనాలన్నా, ఏమి తినాలన్నా నిత్యవసర వస్తువుల ధరలు సరుకుల ధరలు ఆకాశం అంటుతున్నాయని, సామాన్యుడు బ్రతికే స్థితిలో లేరని, ప్రభుత్వం మారితే ప్రజల స్థితిగతులు మారతాయన్న ప్రజల ఆకాంక్షను ప్రభుత్వాలు నెరవేర్చడం లేదని, ఇప్పటికైనా పెరుగుతున్న ధరలను అదుపు చేయాలని కందిబేళ్లు, టమోటా, ఉల్లిగడ్డలు, పచ్చిమిర్చి, ఆయిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వీటిని అదుపు చేయాలని, గతంలో ఉల్లిగడ్డలు రేట్లు పెరిగి ప్రభుత్వాలు కూలిపోయాయని అది మర్చిపోవద్దని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను, సరుకుల ధరలను అదుపు చేయాలని అన్నారు.

# మాకు న్యాయం చేయండి సార్..!





**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూన్ 19:**

కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నాం సార్ కనికరించి మాకు న్యాయం చేయండి అంటూ ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో గల చింతకుంట్ల గ్రామానికి చెందిన ఖాసింబి మీడియా ముఖంగా పోలీసులను కోరారు. ఈనెల 9వ తేదీన తమ ఇంట్లోకి దూరిన కొంతమంది అగంతకులు ఇంటిలో నిత్యవసర సరుకులు వంట సామాగ్రి తో పాటు 50 వేల రూపాయల డబ్బును గ్యాస్ సిలిండర్లను గ్యాస్ పొయ్యిలను దౌర్జన్యంగా తమను పై దాడి చేసి బొలెరో వాహనంలో తీసుకొని వెళ్లారని వాపోయారు. ఇదే విషయంపై ఆళ్లగడ్డ పట్టణ ఎస్సైసార్ కి, సీఐ కి, డీఎస్పీ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన ఫిర్యాదు చేసి 11 రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం తమ ఎంతగానో బాధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు దిన కూలీతో జీవనం గడిపే తమలాంటి వారికి కనీసం వంట వండుకోవడానికి సామాగ్రి లేకపోవడం ఇంటి నిండా పిల్లలు మహిళలు ఉన్నారని కనీసం రెండు పూటలు కూడా తినలేని పరిస్థితిలో తాము ఉన్నామని వాపోయారు. పట్టపగలు మిట్ట మధ్యాహ్నం నటి నడిరోడ్డులో జరిగిన ఈ దారుణ ఆకృత్యానికి పోలీసులు ఇంతవరకు స్పందించకపోవడం తమను తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని రోదిస్తూ వాపోయారు. పోలీసు ఉన్నతాధికారులు మాపట్ల చొరవ చూపి మాకు న్యాయం చేయాలని మాపై దౌర్జన్యానికి తెగబడి మా వస్తువులను దౌర్జన్యంగా లాక్కు వెళ్లిన సదరు నిందితులు బాల్ నాగిరెడ్డి, ఓబుల్ రెడ్డి ,భాగ్యలక్ష్మి యం వి నగర్ కు చెందిన రవి, చింతకుంటకు చెందిన హర్షవర్ధన్ రెడ్డి, మరియు వీరితో పాటు గఫార్, నబి రసూల్, హుస్సేన్ రెడ్డి ఇలా దాదాపు 20 మంది దాకా దౌర్జన్యంగా రౌడీయిజం చేసి నాపై నా భర్త పై దాడులకు తెగబడిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి వారిని విచారించి మాకు న్యాయం చేయగలరని వినయపూర్వకంగా కోరుతున్నాను.

# ఫ్యాన్ పార్టీకి మొదలైన ఉక్కపోత..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 19: ఎన్నికల్లో గెలిచి గిర్రున తిరిగాలన్న ఫ్యాన్ పార్టీ ఆశలకు బ్రేక్ వేశారు ఏపీ ప్రజలు. ఏకంగా స్విచ్ ఆఫ్ చేసి గాల్లో ఉన్న చక్కర్లు కొడుతున్న ఫ్యాన్‌ను ల్యాండ్ చేశారు.దీంతో ఇప్పుడు ఆ పార్టీలో గాలి ఆడక ఉక్కపోత మొదలైంది. దీనికి తోడు అధికార టీడీపీ పార్టీ దెబ్బకు చెమటలు కక్కుతున్నారు ఆ పార్టీ నేతలు. ఇంతకీ ఏపీలో ప్రస్తుతం వైసీపీ పరిస్థితేంటి? ఆ పార్టీ భవిష్యత్తేంటి? ఈ గ్యాప్‌లో ఆ పార్టీ నేతలకు ముంచుకొస్తున్న ఉపద్రవాలేంటి? 2019లో 151.. 2024లో 11.. ఇది వైసీపీ పార్టీ సీట్ల లెక్క. ఆస్మాన్.. జమీన్ ఫరక్ ఉంది ఈ లెక్కలో.. అప్పుడేమో ఎవరిని లెక్క చేయని ఆ పార్టీ నేతలు, అధినేతకు.. ఇప్పుడు పరిస్థితులు కంప్లీట్ అపోజిట్‌గా మారిపోయాయి. ఈ అవకాశాన్ని హండ్రెడ్ పర్సెంట్ ఉపయోగించుకుంటోంది అధికార టీడీపీ పార్టీ.. గడచిన ఐదేళ్లలో వారు చేసిన ఒక్కో వ్యవహారాన్ని పక్కా ఆధారాలతో సహా బయటపెడుతుంది. దీంతో జనాల్లో ఇప్పటికే పలుచైన వైసీపీ పార్టీ పరువు.. పూర్తిగా గంగలో కలిసే పరిస్థితి వచ్చింది.రుషికొండపై భారీ భవనం నిర్మాణం.. నిజంగా ఈ భవనాన్ని ఎందుకు నిర్మించారు? ఎవరు నిర్మించారు? ఎవరికోసం నిర్మించారు? ఈ విషయాలను చాలా సీక్రెట్‌గా ఉంచింది అప్పటి వైసీపీ ప్రభుత్వం. ఇప్పుడిదే ఆ పార్టీకి కొత్త చిక్కులు తెచ్చి పెట్టింది. నిజానికి జగన్ పర్సనల్ విషయాలతో పాటు.. ఇలా ప్రభుత్వానికి అంటే ప్రజలకు సంబంధించిన విషయాలపై చాలా సీక్రెట్‌గా ఉంచారు. దీంతో ఆ కొండపై నిర్మించే భవనంలో ఏముందా? అనే క్యూరియాసిటీ జనాల్లో పెరిగింది. నిజానికి జగన్ ఓడిపోకపోయింటే అందులో ఏముంది? అనేది ఎప్పటికీ తెలిసేది కాదు. ప్రస్తుతం టీడీపీ టార్గెట్ వైసీపీని భూస్థాపితం చేయడం. అంటే బయటికి చెప్పడం లేదు.. కానీ ఆ పార్టీ నేతల ఉద్దేశం అదే.. ఇప్పటికే కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు ఆ పార్టీలో.. అయితే ఇప్పుడు ఆ ఎమ్మెల్యేలు.. మిగిలిన ఎమ్మెల్సీలు కూడా టీడీపీలో చేరబోతున్నారన్న ప్రచారం మొదలైంది. దీంతో వైసీపీ నేతల్లో కాస్త టెన్షన్ మొదలైంది. ఇప్పటికే చాలా మంది కీలక




నేతలు వైసీపీని వీడారు. ఇప్పుడు ఓడిపోవడం.. టీడీపీ రీవెంజ్ పాలిటిక్స్ చేస్తుందన్న భయాలు. తప్పు జగన్ చేస్తే తాము ఎందుకు శిక్ష అనుభవించాలన్న ఆలోచనలు.

ఇలా రకరకాల ఆలోచనలతో ఎటూ తేల్చుకోలేని స్థితిలో వైసీపీ నేతలు ఉన్నట్టు తెలుస్తోంది. అనవసరంగా ప్రభుత్వ పెద్దల ఆగ్రహాలకు బలికావడం ఎందుకు అనే థాట్‌లో ఉన్నట్టు కనిపిస్తోంది. దీంతో వైసీపీ పెద్దలు ఉన్నవారిని కాపాడుకోవడంపై ప్రస్తుతం ఫుల్ ఫోకస్ చేసినట్టు కనిపిస్తోంది. అయితే ఎమ్మెల్యేల కంటే ఎమ్మెల్సీలను కాపాడుకోవడం ఇప్పుడు వైసీపీకి చాలా అవసరం. ఎందుకంటే ప్రస్తుతం వైసీపీకి అంతో ఇంతో పట్టు ఉన్నది అంటే అది కేవలం మండలిలోనే.. సో.. ఎమ్మెల్సీలు కనక జగన్ చేజారిపోతే.. ఇక చట్టసభల్లో వైసీపీ అనే పేరు కనుమరుగైపోతుంది. అందుకే గతంలో మండలి దండగ అనే స్టేట్‌మెంట్స్‌ను పక్కన పెట్టి.. ఇటీవల తన ఫోకస్‌ను ఎమ్మెల్సీలపైకి షిఫ్ట్ చేశారు జగన్.. వారితో భేటీ నిర్వహించారు. పోరాటం అప్పుడే అయిపోలేదు అని హిత భోధ చేశారు.

వైసీపీ నేతలను కంగారు పెట్టే మరో అంశం రెడ్ బుక్.. విపక్షంలో ఉన్నప్పటి నుంచి ఈ రెడ్ బుక్ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు లోకేష్. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన ఒక్కో నేత, అధికారి పేరును తాను నోట్ చేసుకున్నానని అధికారంలోకి రాగానే అందరిపై చర్యలు తీసుకుంటామన్నారు.. సో ఇప్పుడు కూడా అదే మాట చెబుతున్నారు.. రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుందన్నారు. అంతేకాదు తాము చాలా సంయమనంగా వ్యవహరిస్తున్నామంటున్నారు లోకేష్.

కానీ టీడీపీ మాత్రం పక్కా ప్లానింగ్‌తో ముందుకు వెళుతున్నట్టు కనిపిస్తుంది. సామ, దాన, బేధ, దండోపాయాలు అన్నట్టుగా వైసీపీని చుట్టుముడుతోంది. ఇటు ప్రజల్లో ప్రభుత్వంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలు.. చేసిన పనులను ప్రజల్లో ఎండగడుతూనే.. కేసుల చిక్కువలను సిద్ధం చేస్తోంది. అయితే.. ఇది ఆరంభం మాత్రమే.. ముందు ముందు ఫ్యాన్ పార్టీకి భరించలేనంత ఉక్కపోత ఖాయం.